

# బుద్ధం శరణం గచ్ఛామి

ఇంద్రగంటి శ్రీనివాసశాస్త్రి

**తోటలో చెట్టుకింద మంచం మీద వెల్లకిలా పడుకుని రెండు చేతులూ తలకింద పెట్టుకుని కాలుమీద కాలు వేసుకుని కిళ్లీ నములుతూ ఆకాశం వైపు చూస్తూ పగటి కలలో వున్నాడు రాహుల్. అప్పుడే ఆవకాయ,పెరుగు, మామిడిపండుతో కడుపునిండా అన్నంతిని వచ్చాడు. ఏదో చెప్పలేని హాయి!**

అతని కలల్లోని ఊహాసుందరి ఒంటినిండా చీర కట్టుకుని నుదుట బొట్టుపెట్టుకుని తలకొంగు నిండాకప్పుకుని, బిడియంగా నిలబడి వుంది. స్వర్గానికి అతి చేరువలో వున్న ఆ క్షణంలో సరిగ్గా అప్పుడే, ఆ తోటలోకి ఓ కేబుల్ టీవి వచ్చేసింది. అంతే. పాప్ మ్యూజిక్ హోరు, ప్రకటనల జోరు. కార్లు, టీవీలు. ఫ్రిజ్‌లు, కోలాలు, చాక్లెట్లు, షాంపూలు, అమ్మాయిల దుస్తులు, దుస్తులు లేని అమ్మాయిలు. ప్రశాంతంగా వున్న రాహుల్ మనసులో ఒక్కసారి అలజడి రేగింది.

తనకి తెలియని ప్రపంచం ఏదో వున్నట్టు, తనకు తెలిసిన ప్రపంచం కుదించుకుపోయి తను ఎంతో చిన్నవాడైపోయినట్టు, సిగ్గుపడిపోయాడు. అసలు, ఈ అజ్ఞానాంధకారంలో ఇన్నాళ్లూ గడిపినందుకు చాలా బాధ పడిపోయాడు.

వెంటనే లేచి, ఎడ్లబండిమీద పట్నం వెళ్లాడు– తనకు తెలియని మరో ప్రపంచం చూసొద్దామని.

రాహుల్ తన'అంతఃపురం' విడిచి బయటకు వెళ్లడం అదే మొదటిసారి.

................

రాహుల్ ఎక్కిన ఎడ్లబండి నగర వీధుల్లో నడుస్తోంది. చుట్టూ

రకరకాల వాహనాల్లో మనుషులు వేగంగా పోతున్నారు. ఈ ప్రపంచాన్ని వదిలేసి ఎక్కడికో పారిపోతున్నట్టు.

''పక్కవాడు ముందుకు పోతున్నాడు. తొందరగా పరిగెత్తు. అయ్యో? ఇదేమిటి? ముందు ఇంకా ఎంతమంది వున్నారు; లాభంలేదు. తోసెయ్.''

కొంతమంది పడిపోయారు. ''భలే! వాళ్లను తొక్కుకుంటూ, తన్నుకుంటూ ముందుకు పో. ఫరవాలేదు! బాగానే ముందుకు కదిలాం. కానీ, ఇదేమిటి, నా ముందు ఇంకా చాలామంది. లాభంలేదు. ముందరి వాడి గొంతు పట్టుకుని వెనక్కి లాగెయ్. అసలు గొంతు నులిపేస్తే సరి. ఏ అడ్డూ వుండదు.''

ఈ ఉరుకుల పరుగుల పందెంలో రాహుల్ బాగా వెనుకబడి పోయాడు. రాహుల్ ఎడ్లబండి దిగి ఆటోలో ఎక్కాడు. రోడ్డుపక్కన పెద్ద బోర్డు. అందులో అమ్మాయి బట్టలు విప్పుకుంటోందో, కట్టుకుంటోందో తెలియని అయోమయం.

ఇదేమిటి; మా వూళ్లో కొట్టినా, తిట్టినా, విసిరి కొట్టినా, అరిచి గీ పెట్టినా ఉలకని పలకని టెలిఫోన్ ఇక్కడ ఇలా అరచేతిలో ఇమిడిపోయి, చెవిదగ్గర ఒయ్యారాలు పోతూ, గుసగుసలు, రుసరుసలు.

ఒకడు రోడ్డు పట్టని కారు నడుపుకు పోతున్నాడు. అందర్నీ చీల్చుకుంటూ, వాళ్లని వెర్రి వెధవల్లా చూస్తూ.

ఇంతలో పెద్దగోల. చేపల బజారా? కాదు. షేరు మార్కెట్టు.

సెన్సెక్సు పెరుగుతోందా? ''ఆ! ఆ! అదిగో పెరిగింది''.

''అబ్బే లేదు, లేదు'' అదేమిటి, సెన్సెక్సు అలా కుప్పకూలిపోతోంది. ''అయ్యో! అయ్యో!'' హాహాకారాలు.

''అందరూ నీలా చేతులు ముడుచుకుని కూర్చుంటే జీడీపి పెరగడం ఎలా?'' (జీడీపీ) అంటే??).

రిక్షా తొక్కేవాడు, బరువులు మోసే కూలివాడు జీడీపీని పెంచలేరు. అది పెరగాలంటే టై కట్టుకుని, ఊరూ వాడా తిరిగి, పగలూ రాత్రీ కష్టపడి పనిచెయ్యాలి.

ప్రపంచం ఎక్కడినుండి ఎక్కడకు వెళ్లిపోయింది? ఆ పరిగెత్తే ప్రపంచాన్ని అందుకోవడం ఎలా?

రాహుల్ ఆటో దిగి పోయాడు. టై కట్టుకుని, టాక్సీ ఎక్కాడు. ఉద్యోగం కోసం పగలూ, రాత్రీ తిరిగాడు. ఒక పర్యాటక కంపెనీలో ఉద్యోగం దొరికింది. అమ్మయ్య! ఫరవాలేదు. ఓ ఆసరా దొరికింది, తను కూడా ఈ ప్రపంచంలో నిలదొక్కుకోగలడు. కొండెక్కినంత సంబరం. ఏదో ఆనందం గుండెలనిండా.

రాహల్‌కి అంతా కొత్తకొత్తగా ఉంది. అతను పని చేస్తున్న కంపెనీ వాళ్లు ఓ రోజు సంగీత కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాహుల్ వెళ్లి హాలులో కూర్చున్నాడు.

తెర తీశారు. రాహుల్ ఆశ్చర్యపోయాడు. మయసభ చూసిన సుయోధనుడిలా స్టేజీ అంతా రకరకాల సామానుతో నిండిపోయి అంగుళం ఖాళీ లేకుండా వుంది. ఆరీ వెలిగే రంగురంగుల విద్యుద్దీపాల వెలుగులకు కళ్లు జిగేల్ మంటున్నాయి. ఇక మైకులకి లెక్కలేదు. హేమాహేమీ గాయకుల కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. వాళ్లు వచ్చేలోపల ఓ శాస్త్రీయ గాయకుడు రాగాలాపన చేస్తాడని ప్రకటించారు. ఆ యువకుడు వచ్చి స్టేజీ మీద ఓ మూల చోటు చేసుకుని కూర్చున్నాడు. అడవిలో మంద నుండి వేరైపోయిన లేడిలా వున్నాడు. ఎంతో శ్రద్ధగా రాగాలాపన మొదలెట్టాడు. రెండు నిమిషాల తర్వాత ఈలలు, కేకలు, బోర్‌బోర్‌మని అరుపులు. కచేరీలో అపస్వరం. రాగం మధ్యలో ఆగిపోయింది.

ఇంతలో జనం మధ్యలో గజ్జెల చప్పుడు. అందరూ అటు చూశారు. నెత్తికి గుడ్డ చుట్టుకుని, ఒక చేత్తో మైకు పట్టుకుని, రెండోచేతిలోని కర్రతో కాళ్లమీద లయబద్ధంగా కొట్టుకుంటూ, టీవీ కెమెరా తనను అనుసరిస్తుంటే, గజ్జెల చప్పుడుతో శివమణి. ప్రేక్షకుల చప్పట్లతో స్టేజీమీదకు వచ్చాడు. ప్రేక్షకుల్లో ఉత్సాహం. రాహుల్ ముందు వరసలో కూర్చున్న కురుచ జుట్టు అమ్మాయి. బుర్ర అటూ ఇటూ ఊపి, రెండు చేతులతో జుట్టును వెనక్కు విసరికొట్టి పూనకం వచ్చిన దానిలా 'యాహూ' అంటూ అరిచింది- ఏదో ఆనంద సాగరంలోకి దూకినట్టు.


ఇంతలో స్టేజీ వెనుకనుండి శ్రీధర్ పార్థసారథి వచ్చి మృదంగం ముందు కూచున్నాడు. ఇదేమిటి? మా ఊళ్లో కచేరి వాళ్లు తెల్లటి బట్టల్లో వుంటారు. ఇక్కడ అంతా రంగురంగుల డిజైన్లతో, చిత్రవిచిత్రమైన వేషాలతో వున్నారు. మృదంగానికి కూడా జిలుగు గుడ్డలు చుట్టారు. జీన్స్ వేసుకున్న ఒక గడ్డం మనిషి వచ్చి కీబోర్డు ముందు కూచున్నాడు. ఎవరో గిటార్ పట్టుకున్నారు.

ఇంతలో శంకరమహదేవన్ సుడిగాలిలా ప్రవేశించి గొంతు విప్పగానే, మొత్తం వాతావరణం ఒక్కసారి మారిపోయింది. అతను ఊపిరి తీసుకోని మనిషి. సృష్టిలోని ప్రతి వస్తువూ నాదమయమే అని శివమణి రుజువు చేస్తున్నాడు. శ్రీధర్ చేతిలోది మృదంగం అంటే నమ్మబుద్ధి కావడంలేదు. అతని చేతివేళ్ల విన్యాసాలు ప్రేక్షకుల్ని వేరే లోకం లోకి తీసుకువెడుతున్నాయి. అందరూ నిష్ణాతులే. అవే రాగాలు. అదే సంగీతం. కానీ, ఏదో కొత్తదనం. స్పీడు, రంగు, హంగు. సంగీతం గొంతుతో కాదు, చొక్కాతో, కాళ్లతో పాడుతున్నట్లనిపిస్తోంది. ప్రేక్షకులు స్పందిస్తున్నది సంగీతానికా, వేషానికా, స్టేజి లైట్ల జిలుగులకా, ఇవన్నీ కలిపి, వాళ్లకు కావలసింది ఏమిటి? సంగీత పరిపక్వతా? లేక యంత్రంలా పనిచేసి విసిగిపోయిన తరువాత తిరిగి హుషారు నింపే ఆటవిడుపా?

మధ్యలో విరామం. బయటికొచ్చాడు రాహుల్. అక్కడ తెగ కోలాహలంగా వుంది. అందరూ కోలాలూ, చిప్సూ కొంటున్నారు. వారి మధ్యలో కనిపించాడు శాస్త్రీయ సంగీతం పాడటానికి ప్రయత్నించి భంగపాటు పడిన యువకుడు- చేతిలో పిజ్జా, కోలాతో.

రాహుల్‌కి అయోమయంగా వుంది. పాశ్చాత్య రీతులు మన సంగీతంలోకి, నృత్యంలోకి, జీవితంలోకి ప్రవేశిస్తే, ఎందుకింత అలజడి? కాలగమనంలో మార్పు తప్పనిసరికదా. మార్పు ఒక్కటే శాశ్వతం అని ఎవరో అన్నారుట.

మనదైన సంస్కృతి క్షీణించి పోతోందనా? సంస్కృతి అంటే? పాతని సంస్కృతి అని పరిగణిస్తామా? మరి, ఈ కొత్త కూడాపాతబడితే, సంస్కృతిగా పరిగణిస్తామా? లేక , మన సృజనాత్మకత నశించి, కొత్తని సృష్టించలేక అనుకరణ మార్గంవైపు మళ్లుతున్నామా? చదరంగం కనిపెట్టిన మన మేధస్సు, సున్న కనిపెట్టాక దానితోపాటే శూన్యమై



## నడుము నొప్పి ఎక్కువవుతోందా!

తీరిక లేని పని, అదేపనిగా కూర్చోవడం, నిల్చోవడం తదితర కారణాల ద్వారా ఈ మధ్య చాలామంది నడుం నొప్పితో బాధపడుతున్నారు. వీరి సంఖ్య రోజు రోజుకూ ఎందుకు పెరుగుతుంది అని నిపుణులు పరిశీలించగా వ్యక్తిగత శ్రద్ధ, తీసుకునే ఆహారంలో లోపం, సరైన విధంగా కూర్చోకపోవడం, నిల్చోకపోవడం వల్ల కూడా నడుం నొప్పి రావడానికి కారణమంటున్నారు. నడుం నొప్పి విపరీతంగా బాధిస్తుంటే ఈ విధంగా చేయండి.

- హారతి కర్పూరం, సాంబ్రాణి మెత్తగా నూరి నడుముకు పట్టీవేయాలి.
- నొప్పి వున్న చోట ఆముదంతో నెమ్మదిగా మర్ధనాచేస్తే తగ్గిపోతుంది.
- కర్పూర తైలంతో మర్ధనాచేసినా నొప్పి తగ్గిపోతుంది.
- వెల్లుల్లి, చిత్రమూలం, సున్నం ఈ మూడింటిని కలిపి మెత్తగా నూరాలి. నొప్పి వున్న చోట తేనె రాసి దానిపై ఈ నూరిన ముద్దలో బెల్లం చేర్చి పట్టీవేయాలి.

పోయిందా?

ప్రపంచంలోని అన్ని సంస్కృతులూ కలిసి పోయి, ఒక మానవ సంస్కృతిగా రూపుదిద్దుకుంటే మంచిది కాదా? కాదేమో; అంతా ఒకటైతే, ఇక వైవిధ్యం ఏముంటుంది; మన దేశానికి ఒలింపిక్ పతకం వచ్చినప్పుడు కలిగే ఆనందం, కనిపించే ఉత్సాహం విదేశీ క్రీడాకారుడు పతకం గెలిచినప్పుడు మనకు కలుగుతుందా;

మరి; ఎవరి భిన్నత్వం వారు కాపాడుకోవడమే సంస్కృతి ఐతే, ఆ భిన్నత్వం ఎంత వరకు? దేశమా?రాష్ట్రమా; లేక ప్రాంతమా; కుటుంబమా, నువ్వా, నేనా; 'అహంబ్రహ్మాస్మి!'

రాహుల్ రాత్రీ పగలూ పనిచేస్తున్నాడు – ముందుకు పోతున్న ప్రపంచాన్ని అందుకోవడానికి.

ఆ పయనంలో ఓ రోజు ముంబాయి వెళ్లాడు. అతని సహచరి అనిత కూడా వచ్చింది. పగలంతా ఎడతెరపి లేని రాచకార్యాలు. ఉరుకులు, పరుగులు. తమకిచ్చిన పనంతాపూర్తి చేసి హోటల్ చేరేసరికి రాత్రి పదకొండయ్యింది. తిన్నగా ఫలహారశాలకు వెళ్లారు. పని పూర్తిచేసిన ఆనందం, అలసట అంతా ఒక్కసారి తీరిపోయింది. ఆ అలసట తీరిన ఆనందంలో ఎన్నెన్నో కబుర్లు. ఆ అమ్మాయి కబుర్లు చెబుతుంటే ఎంత సమయం గడిచిందో తెలియలేదు. తను పని తొందరలో ఎప్పుడూ చూడ లేదు. తన ఎదురుగా వున్న అనిత ఎంతో ఆకర్షణీయంగా వుంది. ఆమె వేషధారణ లోని రంగుల కలబోత, అందరితో కలసి మెలసి పనిచేసే తీరు, చురుకుదనం చూస్తుంటే, తన ఊళ్లో చెట్టుకింద ఊహాసుందరి గుర్తుకువచ్చి నవ్వు వచ్చింది. ఈ అమ్మాయి నవ్వితే భలే వుంటుంది అనుకున్నాడు. రాహుల్ మనసు ఫోర్తు గేరులో సరిగమలు పలుకుతోంది.

''నువ్వు ఇంకా పెళ్లెందుకు చేసుకోలేదు?'' అని అడిగాడు.

''పెళ్లా? పెళ్లెందుకు?'' అంది కొంటెగా నవ్వుతూ.

రాహుల్ కంగారుపడి ''ఆ! ఊరికే అడిగాను'' అంటూ మాట మార్చబోయాడు.

''ఇంతకీ నీకెలాంటి అమ్మాయి కావాలి?'' అని అడిగింది, ఆమె పెదవిపై కొంటె నవ్వు ఇంకా చెరగలేదు.

''సరిగ్గా నీలాంటి అమ్మాయే'' అందామను కున్నాడు. 'ఏమో! తెలీదు'' అన్నాడు.

''నాకు తెలుసు. ఇంటిచాకిరీ చేసి పిల్లల్ని కనాలి. లేకపోతే డబ్బు సంపాదించి మీ ఒళ్లో పోయాలి. ఇవన్నీ కలిపి చేసే అమ్మాయి ఐతే మరీ మంచిది''

రాహుల్ కంగారు మరింత ఎక్కువైంది.

''పెళ్లి చేసుకుని సుఖంగా వున్న ఆడదాన్ని ఇంతవరకూ నేను చూడలేదు. ఉందామనుకున్నా ఉండనివ్వరు మీ మగవాళ్లు. అసలు ఏ ఆడదీ పెళ్లి చేసుకోకూడదు. ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించు కుంటే చాలు'' అంది అనిత సీరియస్‌గా.

రాహుల్ కంగారుగా వాచీకేసి చూసి, అమ్మో! పన్నెండయ్యింది, పదపద!'' అంటూ లేచాడు.

ఇద్దరూ కలసి లిఫ్టులో వాళ్ల అంతస్తుకు చేరుకున్నారు. రాహుల్ తన గదివైపు వెళ్లడానికి సిద్ధమౌతున్నాడు. అంతలో ఆ అమ్మాయి సుతారంగా చెయ్యిపట్టుకుని, ''ఎందుకంత తొందర? పోనీ, నేను కూడా నీ గదిలోనే పడుకోనా?'' అంది గమ్మత్తుగా చూస్తూ.

రాహుల్ మెల్లగా ఆమె చేయి విడిపించుకుని, ఆమె మాటలు వినపడనట్టు తన గది వైపు గబగబా నడిచాడు. ఆమె వెక్కిరిస్తోందో, కోపగిస్తోందో వెనక్కి తిరిగి చూసే ధైర్యం లేదు. రాహుల్ తన గదిలోకి చేరి, మంచంమీద కూలబడ్డాడు. ఏదో ఆందోళన. ఆ అమ్మాయి మాటలు, ప్రవర్తనకు తనలో ఎందుకింత అలజడి? ఆ అమ్మాయి తెలివి, చురుకుదనం నచ్చాయి. కానీ, ఆమె మాటలు, నిర్మొహమాటం, చనువు ఎందుకో నచ్చలేదు. తనకు ఈ అమ్మాయి తెలివి, తన ఊహాసుందరి అణకువ, రెండూ కావాలేమో!

తనకు ఏదీ కాని ఆడది చొరవగా వుండాలి, తన ఇంట్లో ఆడది మాత్రం అణకువగా వుండాలి. తన

**తన ఊళ్లో చెట్టుకింద స్వర్గం చేజారిపోయింది. అందని స్వర్గం కోసం వెతుకుతూ అలా తిరుగు తూనే వున్నాడు. అదిగో స్వర్గం! అహా? ఎంత హాయి? అయ్యో! ఇదేమిటి? ఇక్కడే నరకం. లాభంలేదు. ఈ ఆరాటంలోంచి బయటపడాలంటే మెడిటేషన్ ఒక్కటే మార్గం. చెట్టుకింద పడుకోవ డానికీ, మెడిటేషన్‌కీ తేడా ఏమిటి? అయ్యో? అందరూ చెట్టుకిందే పడుకుంటే జీడీపీ పెరగడం ఎలా?**

వూళ్లో చెట్టుకింద మంచం మీద కలల్లో, తలకొంగు కప్పుకున్న ఊహాసుందరి తనని చూసి వెక్కిరిస్తోంది.

ఆధునిక నారి తనకు చెందిన సగభాగాన్ని రాబట్టుకునే పోరాటంలో, గెలుపు కోసం అన్ని సంకోచాలూ పక్కకు నెట్టి దూకుడుగా ముందుకు పోతోందా? ఇంతకు ముందున్న గీతలన్నీ చెరిపేస్తోందా; కానీ, ఈ ప్రయత్నంలో, స్త్రీ మరింతగా బలహీనమైపోతోందేమో! ఆడది అణకువగా వున్నప్పుడు మాత్రం ఏపాటి గౌరవం పొందింది? అందుకేనేమో ఈ తెగింపు. ఆడదానికి సంఘర్షణ, ఓటమి తప్ప ఇంకేమీ మిగలలేదు. ఏ దేశమైనా, కాలమైనా.

రాహుల్ పెద్దకారు కొన్నాడు. ఫ్లాటు కొన్నాడు. అమ్మయ్య! ఫరవాలేదు. ఓ మెట్టు పైకెక్కాడు. లోపల ఏదో చెప్పలేని ఆనందంగా వుంది. కొత్తఫ్లాటులోకి వెళ్లి సోఫాలో కూర్చున్నాడు. ఇదే కదా సాధించాలనుకున్నది. మరిదేమిటి? ఏదో వెలితిగా వుంది. ఇప్పుడేం కావాలి? ఇంకొంచెం పెద్ద ఫ్లాటు. ఇంకొంచెం పెద్ద కారు వుంటే బాగుండుననిపిస్తోంది. చుట్టూ మాయాబజార్. ఇంకొంచెం డబ్బు. ఎలాగైనా సంపాదించాలి. ఎంతకు దిగజారైనా సరే? ఎంతమందిని ఖూనీ చేసినా ఫరవాలేదు. కానీ, తొందరగా తెల్లారే లోపల కోటీశ్వరుడైపోవాలి. ఆ తరువాత? తరువాత ఇంకేమిటి? మరింత డబ్బు. డబ్బు లేకపోతే కలవరం. అశాంతి. మరి ఈ అశాంతి పోవాలంటే ఎంత డబ్బు సంపాదించాలి? ఒక్కసారి తన ఊళ్లో తోటలో చెట్టుకిందరోజులు గుర్తుకు వచ్చాయి. అప్పుడు అజ్ఞానమా? అమాయకత్వమా? లేక ఉన్నదానిలో తృప్తా? ఏది ఏమైనా అందులో ఏదో హాయి కనిపించింది. ఐతే మరి తను ఎందుకు బయటకు పరుగెత్తి వచ్చాడు?

తన ఊళ్లో చెట్టుకింద స్వర్గం చేజారిపోయింది. అందని స్వర్గం కోసం వెతుకుతూ అలా తిరుగుతూనే వున్నాడు. అదిగో స్వర్గం! అహ? ఎంత హాయి? అయ్యో! ఇదేమిటి? ఇక్కడే నరకం. లాభంలేదు. ఈ ఆరాటంలోంచి బయటపడాలంటే మెడిటేషన్ ఒక్కటే మార్గం. చెట్టుకింద పడుకోవడానికీ, మెడిటేషన్‌కీ తేడా ఏమిటి? అయ్యో? అందరూ చెట్టుకిందే పడుకుంటే జీడీపీ పెరగడం ఎలా?

రాహుల్ స్కూల్ మైదానంలో మెడిటేషన్ మహాసభకు వెళ్లాడు. అక్కడ ఇసుక వేస్తే రాలనంతమంది జనం. చిన్నా, పెద్దా మగా, ఆడా, పడుచూ, ముసలి. పెద్దస్టేజీ మీద చాలామంది భజన్ గాయకులు బారులు తీరి కూర్చుని వున్నారు. సింహాసనం లాంటి పెద్ద కుర్చీ. అందరూ ఎదురు చూస్తుండగా నల్లటి పొడుగు గడ్డంతో, తెల్లటి బట్టల్లో మునిగిపోయి మెడిటేషన్ గురువు వేదిక మీద ప్రత్యక్షమై మందహాసంతో అందరి వైపు చేయి ఊపారు. భజన మొదలైంది. అందరూ గట్టిగా పాడుతూ అందులో మునిగిపోయారు. ఓ మినీ స్కర్టు అమ్మాయి చేతిలో సెల్‌ఫోను పట్టుకొని హడావిడిగా వచ్చి, రాహుల్ ముందర చోటు చేసుకుని కూర్చుని చప్పట్లు కొడుతూ, పాడుతూ భజనలో మునిగిపోయింది. అమ్మాయి వయస్సు ఇరవైకి మించదు. అందరూ ఏదో తాదాత్మ్యతలోకి వెళ్లిపోయారు.

రాహుల్ అటూ ఇటూ చూశాడు. తను ఒక్కడూ వేరుగా ఒంటరిగా కనిపించాడు. ఈ అందరితో కలసి భజనలో మునగడం ఎలా? పాప్ మ్యూజిక కచేరిలోనూ తన పరిస్థితి ఇదే. ఇది నిన్నటి ప్రపంచమా; నా చుట్టూ ఎంత మార్పు? ఎప్పుడు వచ్చింది; ఎలా వచ్చింది? నాకు తెలీకుండానే. నేనే మారలేదేమో! ఈ ప్రపంచంలో ఇమడలేక పోతున్నానా?

భజన తరువాత ధ్యానయోగం. అది ముగిసాక గురూజీ ప్రసంగం – ''చిన్న పిల్లాడికుండే మనస్తత్వంతో ప్రవర్తించు. ఈ క్షణం మీదే దృష్టి కేంద్రీకరించు. నిన్న, రేపు గురించి ఆలోచించకు. నువ్వు ఎలా వున్నా ఫరవాలేదు. నిన్ను నువ్వుగా స్వీకరించు. అదే నీ ప్రత్యేకత'' ఆయన మాటల్లో ఏదో ఆకర్షణ. విన్నంతసేపూ ఏదో ప్రశాంతత. అదే నిజమనిపించింది.

ఆ సభ ముగిసింది. అందరూ బయటికి వెళుతున్నారు. బయట గేటు దగ్గర అందరూ గుంపులు గుంపులుగా నిలబడి వున్నారు. అక్కడ కాగితాలు పంచి పెడుతున్నారు. ఈ మెడిటేషన్ నేర్పడానికి చాలా చోట్ల కాలేజీలు, కోర్సులూ వున్నాయట. మొదటి కోర్సుకు ఎంత డబ్బు? ఇంకా

ఎక్కువ నేర్చుకోవాలంటే ఎంత? ఆ వివరాలన్నీ అక్కడ చెబుతున్నారు. మళ్లీ డబ్బే! మనశ్శాంతి కూడా కొనుక్కోవలసిందే. సన్యాసి కావాలన్నా డబ్బే! డబ్బు లేకుండా ఏ పనీ జరగదు. అసలు డబ్బు లేకుండా ఎవరైనా, ఏ పనైనా ఎందుకు చేయాలి? పూర్వకాలంలో గురుకులాల్లో చదువు చెప్పడం జ్ఞానాన్ని పంచడం అనుకునే వారట. అక్కడ నుంచి మనం చాలాదూరం వచ్చేశాం కాబోలు.

రోడ్డుమీదకు వచ్చాడు. మళ్లీ అంతా మామూలే. తొక్కులాట. పరుగు పందెం. అలాగే తోసుకుంటూ, ఎలాగో బయటపడ్డాడు.

* * *

అర్థరాత్రి. రాహుల్ గాఢనిద్రలో వున్నాడు. ఎవరో దబదబా ఇంటి తలుపు తట్టారు. రాహుల్ ఉలిక్కిపడి లేచాడు. ఈ సమయంలో ఎవరా అని ఆశ్చర్యపోతూ. చుట్టూ ఏదో గొడవగా వుంది. తలుపు తీసి చూశాడు. పక్కింటాయన . ఆయన చాలా కంగారుగా వున్నాడు. 'బాబూ! ఊరంతా అంటుకుపోతోంది. రెండు మతాల వాళ్లు కొట్టుకుంటున్నారు. ఎక్కడికీ వెళ్లకు. జాగ్రత్తగా వుండు. తలుపు గట్టిగా వేసుకుని పడుకో. ఈ దుడ్డుకర్ర నీ దగ్గర వుంచుకో'' అని చెప్పి వెళ్లాడు. రాహుల్ మేడ మీద గది బయటకు వచ్చిచూశాడు. చుట్టూ గోలగా వుంది. దూరంగా మంటలు, పొగ కనిపిస్తున్నాయ్. ఇంతలో ఒక గుంపు ఆ సందులోకి వచ్చింది. వాళ్లు పరిగెడుతూ అరుస్తూ చెబుతున్నారు. – ''మీకేం ఫరవాలేదు. శత్రువుల సంగతి మేము చూసుకుంటాము. అంతా లోపలకు వెళ్లిపొండి. కానీ పడుకోకండి'' అంటూ అరుస్తూ ముందుకు పోతున్నారు. వాళ్ల చేతిలో లాఠీలు. అలా వెళ్లిన ఆ గుంపు ఒక ఇంటి ముందు ఆగింది. వాళ్లు ఉన్మాదుల్లా వున్నారు. వాళ్లను ఈ చుట్టుపక్కల ఎప్పుడూ చూడలేదు. అంతలో, అదేమిటి? ఆ ఇంటిమీద రాళ్లు విసురుతున్నారు? అయ్యో! ఆ ఇంట్లో వాళ్లను బయటకు లాక్కు వస్తున్నారు? అయ్యయ్యో! మనిషిని సజీవంగా అంటిస్తున్నారు. ఆడవాళ్లను లాక్కుపోతున్నారు'' ఆక్రందనలు. హాహాకారాలు. అందరూ గబగబా ఇళ్లలోకి వెళ్లి తలుపు మూసేసు కున్నారు.

ఇది రోజూ చూసే పట్టణమేనా? ఇలా రాత్రికి రాత్రి రణరంగంగా ఎలా మారింది? ఎందుకోసం? మతం ఒక్కటే మన సమస్యలన్నిటికీ మూలమా? ఒకే మతం మనుషుల మధ్య ఎన్ని అడ్డుగోడలు లేవు? ఎవరి భాష వారికి గొప్ప. రంగుమారితే చిన్న చూపు. ఒకే ప్రాంతంలో ప్రదేశాల మధ్య గొడవలు. ఒకే కుటుంబంలో మనిషికీ, మనిషికీ మధ్య అగాథం. ఇన్ని అడ్డుగోడలుంటే, ఇక్కడ మనిషి, మతం తప్ప మరో సమస్య ఏమీ లేదన్నట్టు ప్రవర్తిస్తున్నాడు. మనిషిని మనిషి నుండి వేరుచేయడానికి ఎన్ని వంకలు లేవు? మనిషి నుండి మనిషిని వేరుచేసే భావన మనిషిలోనే వుంది. ఈ గొడవలన్నిటికీ మూలం ఏదో వుంది.

మనిషి ఏ పనైనా ఎందుకు చేస్తాడు? ఉదయాన బడికి వెళ్లి సాయంత్రం మార్కెట్లో సామానులు మోసే పదేళ్ల కుర్రాడు, పొలాల్లో సేద్యం చేసే రైతు, రాళ్లు మోసే కూలీ, రిక్షా తొక్కే మనిషి, ఉద్యోగం చేసే భార్యాభర్తలూ, ఇంటిపనీ, వంటపనీ చేసే గృహిణి, కుర్చీలో కూర్చునే ఆఫీసరు, టాటాలు, బిర్లాలు, ఎవరి పనుల్లో వాళ్లు. ఎవరి ప్రపంచంలో వాళ్లు. జీవన పోరాటంలో ఈ కర్మయోగులందరూ చేసేది ఒకటే, తమకు దొరకని గమ్యాన్ని, ఆనందాన్ని వెతుక్కుంటూ.

దేనికి బతకడానికా? తనకోసమా? తనవారి కోసమా? లోకాన్ని ఉద్ధరించడానికా? నలుగురిలో గుర్తింపుకా? గెలుపుకా? ఓడిపోకుండా వుండ డానికా?

ఫ్రెంచి మేధావి ఫ్రాయిడ్ అన్నాడు. ''డబ్బు కోసం కాదు. సుఖం కోసం కాదు, మనిషి తను చేసే ప్రతిపనిలోనూ గుర్తింపుకోసం పడి చస్తుంటాడు'' అని.

మనిషి అహాన్ని విస్మరించలేడు. విడిగా అసలే వుండలేడు. మరి ఎలా? ఇలాగే తన్నుకుంటూ,

**ఎదురుగా హిమవన్నగ పర్వత శ్రేణి. రాహుల్ రథం దిగి నడువ సాగాడు. అలా ఎంతసేపు నడిచాడో తెలియదు. ఎదురుగా, ఓ గుహలో నిలబడి కళ్లు మూసుకుని తపస్సు చేసుకుంటూ ఓ మనిషి కనిపించాడు. ఎన్నేళ్ల నుండి అలా వున్నాడో? నిద్ర, ఆహారం, సుఖం, శాంతి ఇవేమీ పట్టనట్టున్నాడు. తోటి మనిషికి సేవ చేయడు, హాని అసలే చేయడు. యుద్ధభూమి నుండి పారిపోయి వచ్చాడా?**

తిట్టుకుంటూ, నరుక్కుంటూ. మనిషి ప్రశాంతంగా ఎందుకు బతకడు? కొంతమందిలో సాధు స్వభావం, కొంతమందిలో విధ్వంసక ప్రవృత్తి ఎందుకు పెట్టాడో సృష్టికర్త? మనిషి ఆపరేషన్ చేయడానికి కనిపెట్టిన చాకుతోనే పక్కవాణ్ణి పొడుస్తాడు. లేక పక్కవాణ్ని పొడవడానికి చాకు కనిపెట్టి దాన్ని ఆపరేషన్‌కు వాడుతున్నట్టు భ్రమ కల్పిస్తున్నాడా? బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ముగ్గురూ మనిషి బుర్రలోనే కొలువై వున్నారు. సృష్టి రహస్యం ఇదేనేమో? లేక మనిషి తనకు తగని ఆధిక్యతనూ, ఔన్నత్యాన్నీ ఆపాదించుకున్నా, ఈ సృష్టి కొనసాగించే ప్రక్రియలో భాగమైన జంతువుల్లో ఒకడు మాత్రమేనేమో?

* * *

రాహుల్ మేడదిగి బయటకు వచ్చాడు. బయట గేటు తీస్తున్నాడు. ''అయ్యో! వద్దు బాబూ! నా మాట విను. వెనక్కి వచ్చెయ్!'' ఇంటాయన అరుస్తున్నాడు. రాహుల్‌కి ఏం వినబడటం లేదు. మతి తప్పిన వాడిలా వున్నాడు. తన రథం మీద ఎక్కాడు. వేగంగా ముందుకు పోతున్నాడు. చుట్టూ మంటలు.... శవాలు.... ఆక్రందనలు... హాహాకా రాలు. .....

''భవతీ భిక్షాందేహి!'' ఒక అమ్మాయి చంకన చంటిపిల్లనెత్తుకుని బిచ్చమడుగుతోంది. తన చేతిలోని సెల్‌ఫోన్ ఆ ముష్టిదాని చేతిలో పెట్టాడు. ఆమె అటూ ఇటూ చూసి దాన్ని పక్కనున్న మురుక్కాలువలో పడేసింది.

ఒకచోట తిండి విందులాట. మరోచోట తిండి లేక మరణాలు. ఒకచోట నీరే వరదలై పారుతోంది. మరోచోట నీటిచుక్కకు కరువు. అసలు, ఈ భూమ్మీద దేనికీ కరువు లేదట. మనుషులందరూ కలిసి పంచుకునే స్ఫూర్తి వుంటే.

రాహుల్ రథం ముందుకు పోతోంది. ఊళ్లు విడిచి నదులూ, పర్వతాల వైపు. ఇక్కడ గంగానది ఇంత నిర్మలంగా ఎలా వుంది? ఇంకా ముందుకు సాగిపోయాడు. మనుషులు లేనిచోట పర్వతాల నడుమ మందాకిని పరవశంతో గెంతులేస్తోంది. రాహుల్ రథం ముందుకు సాగి పోతోంది.అలా సాగి సాగి ఒకచోట ఆగి పోయింది.

ఎదురుగా హిమవన్నగ పర్వత శ్రేణి. రాహుల్ రథం దిగి నడువ సాగాడు. అలా ఎంతసేపు నడిచాడో తెలియదు. ఎదురుగా, ఓ గుహలో నిలబడి కళ్లు మూసుకుని తపస్సు చేసుకుంటూ ఓ మనిషి కనిపించాడు. ఎన్నేళ్ల నుండి అలా వున్నాడో? నిద్ర, ఆహారం, సుఖం, శాంతి ఇవేమీ పట్టనట్టున్నాడు. తోటి మనిషికి సేవ చేయడు, హాని అసలే చేయడు. యుద్ధభూమి నుండి పారిపోయి వచ్చాడా?

ఈ ముక్కు మూసుకుని బతికే మనిషికి లక్ష్యం ఏమిటి? అసలు, మనిషికి లక్ష్యం వుండాలా?

మనుషులందరూ ఇలా ఐపోతే? పరుగు పందెం ఆగిపోతుంది. జీడీపి పెరగదు. షేరు మార్కెట్ ఏమౌతుంది? ఫెమినిజం, టెర్రరిజం వగైరా ఇజాల మాటేమిటి?

ఫ్రాయిడ్ గతేమిటి? భూభ్రమణమే ఆగిపోతుందా?

కాని, ఈ మనిషి మొహంలో ఏదో చెప్పలేని వెలుగు, ఆనందం, ప్రశాంతత ఎలా వచ్చాయి? తను మోసుకు వచ్చిన ప్రశ్నార్థకం బరువు సడలినట్టనిపించింది.

వెనక్కు తిరిగి, తను వచ్చిన దారివైపు చూశాడు రాహుల్. తనకోసం, తన కుటుంబం కోసం, అసలు తనకేమీ కాని వాళ్లకోసం, ఒక ఆశయంతో, ఆశతో, నిష్ఠతో, పగలూ రాత్రీ కష్టపడి పనిచేసే కర్మయోగు లందరూ గుర్తుకు వచ్చారు. ఏదీ సరైన మార్గం? తను ఇంతకుముందు చూసిన మనుషులదా? లేక ఈ ముక్కు మూసుకుని తపస్సు చేసే మనిషిదా?

సమాధానం కరువైంది. ప్రశ్నార్థకం ఇంకా అతని వైపు చూసి నవ్వుతోంది.

ముందుకు వంగి, ఆ తపస్వికి నమస్కరించి, మళ్లీ ముందుకు, ఇంకా పైకి నడవ సాగాడు. ఏదో వెతుక్కుంటూ. మహాప్రస్థానం మళ్లీ మొదలైంది.

బుద్ధం శరణం గచ్ఛామి!

★